శ్రీమద్భగవద్గీత

శంకరభాష్యము

సంస్కృత మూలము - తెలుగు అనువాదము

శ్రీమద్భగవద్గీత

శంకరభాష్యము

(సంస్కృత మూలము-తెలుగు అనువాదము)

అనువాదకులు
సూరపరాజు రాధాకృష్ణమూర్తి

శ్రీమద్భగవద్గీత

శంకరభాష్యము

(సంస్కృత మూలము-తెలుగు అనువాదము)

తెలుగు అనువాదం:

సూరపరాజు రాధాకృష్ణమూర్తి

రామకృష్ణ మఠం

దోమలగూడ, హైదరాబాదు - 500 029

Published by
Adhyaksha
Ramakrishna Math
Domalguda, Hyderabad - 29

© Ramakrishna Math, Hyderabad
All rights reserved

I - 1M5C - 08- 2013
ISBN 93 - 83142 - 63 - 7

Printed in India at
Graphica Printers
Hyderabad

ప్రకాశకుల మనవి

పంచమవేదమైన మహాభారత మధ్యభాగంలో ప్రస్థాన త్రయాలలో ఒకటైన భగవద్గీత విరాజిల్లుతూ ఉంది. విశ్వవాఙ్మయంలో భగవద్గీతకున్న విశిష్టత మరేదేనికి లేదు. సమస్త వేదవేదాంతాల యొక్క సారం దీనిలో నిక్షిప్తమై ఉంది. దీనిపై ఎంతో మంది ఆచార్యులు భాష్యాలను, వ్యాఖ్యానాలనూ వ్రాసారు. శ్రీ శంకరాచార్యులు రాసిన భాష్యం అత్యంత ప్రాచీనతమమైనది. శ్రీ శంకరుల మృదుమధురమైన సంస్కృత భాష, ఉపనిషదాదుల వ్యాఖ్యలను ఉదహరిస్తూ సాగిన సరళ వ్యాఖ్యాన రీతి, సులభంగా అవగతం అయ్యేటట్లు అవలంబించిన పద్ధతి సహృదయ హృదయరంజకమైనది. ఆధ్యాత్మిక సాహిత్యంలో దేనికీ లేనంతగా దీనికి అనువాదాలు వెలువడ్డాయి. ఆధునిక కాలానికి తగ్గట్టు ఇప్పటికీ క్రొత్త క్రొత్త వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. శ్రీరామకృష్ణులు గీతను 'గీతా, గీతా' అంటూ పదిమార్లు ఉచ్చరిస్తే 'తాగీ తాగీ' అవుతుంది అని బోధించారు. భగవద్గీత త్యాగబోధనను ప్రతిపాదిస్తుంది. దృశ్యమాన ప్రపంచంలో ప్రతీ వస్తువు నశించిపోయేదన్న భావనతో త్యాగివి కమ్మంటుంది. క్షుద్రవిషయాల పట్ల ఆసక్తిని త్యజించమంటుంది. 'నేను, నాది' అన్న భావన విడనాడమంటుంది. సాధకుడికి సాధనా పథంలో తన అభిరుచికి తగ్గట్టు కర్మ, భక్తి, జ్ఞాన, రాజ యోగ మార్గాలను విపులంగా విశదీకరించిన ఆధ్యాత్మిక గ్రంథరాజం 'శ్రీమద్భగవద్గీత'.

ఈ గ్రంథకర్త బ్రహ్మశ్రీ సూరపరాజు రాధాకృష్ణమూర్తిగారు నిరంతరాధ్యయన తత్పరులు, తత్త్వజ్ఞులు. అంతేకాక సంస్కృతం, తెలుగు, ఆంగ్లం, హిందీ, ఫ్రెంచ్ భాషలలో పాండిత్యం ఉన్నవారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి యమ్.ఎ (ఇంగ్లీషు) పట్టాను పొంది రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ కళాశాలలలో అధ్యాపకుడుగా సేవలందించి ఉపన్యాసకుడుగా పదవీ విరమణ చేశారు. ప్రాచీన గ్రంథాలను మొదలుకొని అత్యాధునికమైన సిద్ధాంతాలను సైతం సులభంగా, సునిశితంగా పరిశీలించే వీరు 'ICFAI' అనే సంస్థ ప్రచురించే ఆంగ్ల పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. అనేక ఆంగ్ల గ్రంథాలకు 'గ్రంథపరిచయాలు' రాసి పలువురి ప్రశంసలు పొందారు. అంతేగాక శ్రీ మూర్తిగారు **ఈశావాస్యోపనిషత్తు, కేనోపనిషత్తులకు** తెలుగులో అనువాదంతో పాటు విశేష వ్యాఖ్యానాన్ని రచించారు. **'Upanishads: insights into infinity'; 'Krishna calling : The Bhagavad Gita'** అనే రెండు గ్రంథాలను ఆంగ్లంలో రచించారు.

ఇక ప్రస్తుత గ్రంథం శ్రీమద్భగవద్గీతకు రాసిన శ్రీ శంకరాచార్యుల సంస్కృతభాష్యానికి తెలుగు అనువాదం భాషాపరంగానూ, భావపరంగానూ కూడా అతి దగ్గరగా ఉండి ప్రతీ ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో సాగింది. శ్రీ శంకరుల సంస్కృత భాష్యం చదవలేనివారికి ఆ లోటును ఈ అనువాదం తీర్చగలదనడం అతిశయోక్తి కాబోదు. ఈ గ్రంథం ఇదివరలో 'జనని' సంస్థ ద్వారా రచయితే స్వయంగా ముద్రించడం జరిగింది. అయితే రచయిత గ్రంథ సర్వహక్కులను రామకృష్ణ మఠానికి ఇవ్వడం జరిగింది. వారికి మా కృతజ్ఞతలు. గ్రంథ ముద్రణకు అనేక విధాలుగా సహాయసహకారాలు అందించిన గ్రంథకర్త కుమార్తెలు డాక్టర్ రమాదేవి, లత గార్లకు మా అభినందనలు. గ్రంథకర్త అల్లుడు డాక్టర్ కె. నీలకంఠంగారికి, మఠ ప్రచురణా విభాగంలో సేవలందిస్తున్న వారందరికీ మా ప్రత్యేక అభినందనలు. భగవద్గీత భాష్యాన్ని పవిత్ర గ్రంథమని మాత్రమే తలచక, ఇది అనుష్ఠించదగ్గది అని తెలియజేయడం కోసం సులభమైన, సరళశైలిలో సాగిన ఈ భగవద్గీతా శంకరభాష్య తెలుగు అనువాదాన్ని పాఠకుల ముందుంచుతున్నాం. తెలుగు పాఠకుల ఆత్మవికాసానికి ఈ గ్రంథం తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

– ప్రకాశకులు

పీఠిక

శంకరుని గీతాభాష్యంపై ప్రముఖమైన అభియోగం ఏమిటంటే, ఆయన గీతను పట్టి సన్న్యాసి గ్రంథంగా మార్చివేశాడు అని. కాని శంకరుడు తన గీతాభాష్య ప్రారంభంలోనే వేదోక్తధర్మం ద్వివిధము, ప్రవృత్తి నివృత్తి అని ప్రకటించాడు. ఈ ద్వివిధధర్మం ఏ ఒక్కరు ఒకే సమయంలో అనుష్ఠించతగినవి కావు. కనుకనే భగవానుడు ముందుగా మరీచి మొదలైన ప్రజాపతులను సృష్టించి వారిచేత ప్రవృత్తిలక్షణమైన ధర్మాన్ని గ్రహింపజేశాడు. తరువాత, సనక సనందనాదులను సృష్టించి వారిచేత జ్ఞానవైరాగ్య లక్షణమైన నివృత్తిధర్మాన్ని గ్రహింపజేశాడు. కనుక, జ్ఞానవైరాగ్య లక్షణమైన నివృత్తిని మాత్రమే గీత చెప్పింది, అందులో ప్రవృత్తి లేదు, ఉన్నా అది ప్రధానం కాదు అని శంకరుడు అన్నాడు అనడం వాస్తవం కాదు. ఆయన అన్నది ఆ రెండూ, అంటే కర్మలనుండి నివర్తించడం, కర్మలయందు ప్రవర్తించడం ఏ ఒక్కడు ఒకే సమయంలో అనుష్ఠించడం అసంభవం అని మాత్రమే.

గీతాభాష్యానికి తన సంబంధగ్రంథంలో శంకరుడు గీతలోని విషయం వాసుదేవతత్త్వమని, దాని ప్రయోజనం మోక్షమని, ఆ మోక్షం సర్వకర్మసంన్యాసపూర్వక జ్ఞాననిష్ఠవల్లనే కలుగగలదని స్పష్టం చేశాడు. సర్వకర్మ సంన్యాసమే గీతాశయమని శంకరుని భాష్యం. 'కేవలం జ్ఞానం వల్లనే మోక్షం ప్రాప్తించదు. విహితకర్మలు ఆచరించడం కూడా అవసరం', అన్న జ్ఞాన కర్మల సముచ్చయాన్ని ఆయన అంగీకరించలేదు. వేదవిహితకర్మలను ఆయన నిరాదరించాడన్నది ఆయనపై ప్రధాన అభియోగం. ఈ సందర్భంగా, శంకరుడు జ్ఞాన కర్మలను ఏవిధంగా వివరించాడు, ఆ రెండూ కలిసి ఉండలేవు అని ఏ కారణంగా అన్నాడు అన్నది మనం అర్థం చేసుకోవలె. సర్వకర్మసంన్యాసంలో సంన్యసించేది కర్మను కాదు, కర్తను. సంన్యాసం అంటే కర్మలు విడిచిపెట్టడం. కర్మకు, అహంకు ఉన్న బంధం వదలిపోవడం. (వదలవలసిన బంధం అదే. తక్కినవేవీ బంధాలు కావు) ఆ బంధం వదలిన తరువాత అహం అహం కాదు, కర్మ కర్మ కాదు. బంధం ఉన్నంతవరకే ఆ రెండూ ఉంటాయి. బంధం తెగిన తరువాత రెండూ ఉండవు. అవి కలిస్తే సంసారం. విడివడితే సంన్యాసం. కర్త కర్మ రెండూ భ్రమలే అన్న అకర్మదర్శనమే జ్ఞానం. ఆ జ్ఞానమే సంన్యాసలక్షణం. (తక్కినవన్నీ అవలక్షణాలు). కర్తకు కర్మకు ఉన్న బంధం వదలిపోవడమే బంధముక్తి. అదే మోక్షం. అహంతో బంధం తెగిన తరువాత చేయడానికి మానడానికి కర్మలే లేవు, చేసేవాడే లేడు కనుక. సంన్యాసమంటే అర్థమిది. లేని కర్మతో సముచ్చయమేమిటి? జ్ఞానం అంటేనే అకర్మ దర్శనమయినపుడు, కర్మ కేవలం భ్రమ అన్న జ్ఞానమే జ్ఞానమైనపుడు, ఆ జ్ఞానం కర్మతో కలియడమెట్లా? శంకరుడు గీతార్థమని చెప్పిందిదే. కాని ప్రవృత్తి లేదనలేదు. అకర్మదర్శనం కలిగేవరకు ప్రవృత్తి ఉంటుంది. గీతాభాష్యం స్వయంగా చదివి, శంకరుడు వాస్తవంగా ఏమన్నాడో ఎవరికివారు తెలుసుకోగలగడం కొరకు యీ ప్రయత్నం.

– అనువాదకుడు

సంకేతవివరణ

అను గీత	– అనుగీత
అశ్వ.ప.	– అశ్వమేధపర్వము
ఆప.ధ.సూ.	– ఆపస్తంబధర్మసూత్రాలు
ఆప.శ్రౌ.సూ.	– ఆపస్తంబ శ్రౌతసూత్రాలు
ఈశ.ఉ.	– ఈశావాస్యోపనిషత్తు
ఐ.ఆ.	– ఐతరేయ ఆరణ్యకము
ఋ.వే.	– ఋగ్వేదము
కఠ.ఉ.	– కఠోపనిషత్తు
కేన.ఉ.	– కేనోపనిషత్తు
గౌ.ధ.సూ.	– గౌతమధర్మసూత్రాలు
ఛాం.ఉ.	– ఛాందోగ్యోపనిషత్తు
జాబాల.ఉ.	– జాబాలోపనిషత్తు
తై.ఆ.	– తైత్తిరేయ ఆరణ్యకము
తై.ఉ.	– తైత్తిరేయోపనిషత్తు
తై.బ్రాహ్మ	– తైత్తిరీయ బ్రాహ్మణము
తై.సం.	– తైత్తిరేయ సంహిత
నార.పరి.ఉ.	– నారద పరివ్రాజకోపనిషత్తు
నృ.పు	– నృసింహపురాణము
ప్రశ్న.ఉ.	– ప్రశ్నోపనిషత్తు
బ్ర.సూ.భా.	– బ్రహ్మసూత్రభాష్యము
బృ.ఉ.	– బృహదారణ్యక ఉపనిషత్తు
బౌ.ధ.సూ.	– బౌద్ధాయన ధర్మసూత్రాలు
మను.స్మృ	– మనుస్మృతి
మహా.నా.ఉ.	– మహానారాయణోపనిషత్తు
మహా.భా.	– మహాభారతము
మ.భా.అశ్వ	– మహాభారతము, అశ్వమేధపర్వము
మ.భా.శాం	– మహాభారతము, శాంతిపర్వము
మ.భా.స్త్రీ	– మహాభారతము, స్త్రీ పర్వము
ముం.ఉ.	– ముండకోపనిషత్తు
వన.ప.	– వనపర్వము
విష్ణు.పు	– విష్ణుపురాణము
శత.బ్రాహ్మ	– శతపథబ్రాహ్మణము
శాం.భా.	– శాంకరభాష్యము (గీతపై)
శ్వేత.ఉ.	– శ్వేతాశ్వతరోపనిషత్తు
స్కం.పు.	– స్కందపురాణము

ఉపయుక్త గ్రంథాలు

1. వావిళ్లవారు ప్రచురించిన 'శంకరభాష్యోపేతా శ్రీమద్భగవద్గీతా' – 1953.
2. రామకృష్ణమఠం వారు ప్రచురించిన Srimadbhagavadgita Bhasya of Sri Sankaracharya - English Translation by Krishna Warrior. 1983.

విషయ సూచిక

●	పీఠిక	…	vii
●	సంకేతవివరణ	…	viii
●	గురుధ్యానం – గీతాధ్యానం	…	xi
●	**శ్రీభగవద్గీతాభాష్యమ్ సంబంధభాష్యమ్**	**…**	**1**
1.	**ప్రథమోఽధ్యాయః** అర్జునవిషాదయోగః	**…**	**5**
2.	**ద్వితీయోఽధ్యాయః** సాంఖ్యయోగః	**…**	**13**
3.	**తృతీయోఽధ్యాయః** కర్మయోగః	**…**	**77**
4.	**చతుర్థోఽధ్యాయః** జ్ఞానకర్మసంన్యాసయోగః	**…**	**113**
5.	**పంచమోఽధ్యాయః** సంన్యాసయోగః	**…**	**155**
6.	**షష్ఠోఽధ్యాయః** ధ్యానయోగః	**…**	**183**
7.	**సప్తమోఽధ్యాయః** జ్ఞానవిజ్ఞానయోగః	**…**	**219**
8.	**అష్టమోఽధ్యాయః** ధారణాయోగః	**…**	**239**
9.	**నవమోఽధ్యాయః** రాజవిద్యా రాజగుహ్యాయోగః	**…**	**257**
10.	**దశమోఽధ్యాయః** విభూతియోగః	**…**	**279**

11.	**ఏకాదశోఽధ్యాయః**	...	**301**
	విశ్వరూపదర్శనయోగః		
12.	**ద్వాదశోఽధ్యాయః**	...	**333**
	భక్తియోగః		
13.	**త్రయోదశోఽధ్యాయః**	...	**349**
	క్షేత్రక్షేత్రజ్ఞయోగః		
14.	**చతుర్దశోఽధ్యాయః**	...	**407**
	గుణత్రయవిభాగయోగః		
15.	**పంచదశోఽధ్యాయః**	...	**425**
	పురుషోత్తమయోగః		
16.	**షోడశోఽధ్యాయః**	...	**443**
	దైవాసురసంపద్విభాగయోగః		
17.	**సప్తదశోఽధ్యాయః**	...	**459**
	శ్రద్ధాత్రయవిభాగయోగః		
18.	**అష్టాదశోఽధ్యాయః**	...	**475**
	మోక్షసంన్యాసయోగః		
●	**శ్లోకానుక్రమణిక**	...	**565**

శ్రీ గురుధ్యానమ్

వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్ ।
దేవకీపరమానన్దం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

కృష్ణద్వైపాయనం వ్యాసం సర్వలోకహితే రతమ్ ।
వేదాబ్జభాస్కరం వన్దే శమాదినిలయం మునిమ్ ॥

శ్రుతిస్మృతి పురాణానామాలయం కరుణాలయమ్ ।
నమామి భగవత్పాదం శంకరం లోకశంకరమ్ ॥

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః ॥

అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా ।
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః ॥

గీతా ధ్యానమ్

పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్ ।
అద్వైతామృతవర్షిణీం భగవతీమష్టాదశాధ్యాయినీం
అమ్బ త్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ॥

నమోఽస్తు తే వ్యాస విశాలబుద్ధే
ఫుల్లారవిందాయతపత్రనేత్ర ।
యేన త్వయా భారతతైలపూర్ణః
ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః ॥

ప్రపన్నపారిజాతాయ తోత్రవేత్రైకపాణయే ।
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః ॥

సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనన్దనః ।
పార్థో వత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ ॥

శ్రీమచ్ఛంకరాచార్య విరచితమ్

శ్రీభగవద్గీతాభాష్యమ్

సంబంధభాష్యమ్

నారాయణః పరోఽవ్యక్తాత్ అణ్డమవ్యక్త సమ్భవమ్ ।
అణ్డస్యాన్తస్త్విమే లోకాః సప్తద్వీపా చ మేదినీ ॥

తె.అ. నారాయణుడు అవ్యక్తానికి అతీతుడు. అవ్యక్తం నుండి అండం పుట్టింది. ఈ లోకాలు, సప్తద్వీప అయిన భూలోకంతో సహా, అండంలోనివి.

1. స భగవాన్ సృష్ట్వేదం జగత్ తస్య చ స్థితిం చికీర్షుః, మరీచ్యాదీన్ అగ్రే సృష్ట్వా ప్రజాపతీన్, ప్రవృత్తిలక్షణం ధర్మం గ్రాహయామాస వేదోక్తమ్. తతః అన్యాన్ చ సనకసనన్దనాదీన్ ఉత్పాద్య, నివృత్తిలక్షణం ధర్మం జ్ఞానవైరాగ్యలక్షణం గ్రాహయామాస. ద్వివిధో హి వేదోక్తోధర్మః, ప్రవృత్తిలక్షణః నివృత్తిలక్షణశ్చ, జగతః స్థితికారణమ్. ప్రాణినాం సాక్షాత్ అభ్యుదయ నిశ్శ్రేయసహేతుః యః స ధర్మః బ్రాహ్మణాద్యైః వర్ణిభిః ఆశ్రమిభిః శ్రేయోర్థిభిః అనుష్ఠీయమానః. దీర్ఘేణ కాలేన అనుష్ఠాతౄణాం కామోద్భవాత్ హీయమానవివేకవిజ్ఞానహేతుకేన అధర్మేణ అభిభూయమానే ధర్మే ప్రవర్ధమానే చ అధర్మే, జగతః స్థితిం పరిపిపాలయిషుః సః ఆదికర్తా నారాయణాఖ్యః విష్ణుః భౌమస్య బ్రహ్మణః బ్రాహ్మణత్వస్య రక్షణార్థం దేవక్యాం వసుదేవాత్ అంశేన కృష్ణః కిల సమ్బభూవ. బ్రాహ్మణత్వస్య హి రక్షణే రక్షితః స్యాత్ వైదికో ధర్మః తదధీనత్వాత్ వర్ణాశ్రమభేదానామ్.

తె.అ. ఆ భగవానుడు ఈ జగత్తును సృష్టించి, దానిని నిలుపవలెననే కోర్కెతో ముందుగా మరీచి మొదలైన ప్రజాపతులను సృజించి వేదోక్తమైన ప్రవృత్తిలక్షణధర్మాన్ని గ్రహింపజేశాడు. ఆ తరువాత ఇతరులను సనక సనందనాదులను సృష్టించి జ్ఞానవైరాగ్య లక్షణమైన నివృత్తిరూపధర్మాన్ని గ్రహింపజేశాడు. ఈ జగత్తును నిలిపిఉంచేది వేదం చెప్పిన ధర్మం. అది రెండు విధాలు, ప్రవృత్తిలక్షణము, నివృత్తిలక్షణమునని. ప్రాణులకు సాక్షాత్తు అభ్యుదయము నిశ్శ్రేయసము (మోక్షము) కలిగించే ఆ ధర్మాన్ని శ్రద్ధగలవారైన బ్రాహ్మణాదివర్ణాశ్రమాల వారు అనుష్ఠిస్తారు. దీర్ఘకాలం గడచిన కారణంగా అనుష్ఠించేవారిలో వివేకవిజ్ఞానాలు క్షీణించి కామం ఉద్భవించి, అధర్మంచేత ధర్మం అణగద్రొక్కబడి, అధర్మం పెరిగిపోతూ ఉన్నపుడు

జగత్తుయొక్క స్థితికి కారణమైన మర్యాదను సురక్షితం చేయడం కొరకు ఆ ఆదికర్త నారాయణుడనబడే విష్ణువు భూమిమీద వెలసిన బ్రహ్మను అంటే బ్రాహ్మణత్వాన్ని రక్షించడం కొరకు వసుదేవునివలన దేవకీగర్భంలో తన అంశతో కృష్ణుడిగా పుట్టడం తెలిసిందే. వర్ణాశ్రమభేదాలు బ్రాహ్మణత్వం మీద ఆధారపడి ఉంటాయి కనుక బ్రాహ్మణత్వాన్ని రక్షించడం వల్లనే వైదికధర్మం సురక్షితమవుతుంది.

2. స చ భగవాన్ జ్ఞానైశ్వర్యశక్తిబలవీర్యతేజోభిః సదా సమ్పన్నః త్రిగుణాత్మికాం వైష్ణవీం స్వాం మాయాం మూలప్రకృతిం వశీకృత్య, అజః, అవ్యయః భూతానాం ఈశ్వరః నిత్యః శుద్ధబుద్ధ-ముక్తస్వభావః అపి సన్, స్వమాయయా దేహవాన్ ఇవ జాతః ఇవ చ లోకానుగ్రహం కుర్వన్నివ లక్ష్యతే. స్వప్రయోజనాఽభావేఽపి భూతానుగ్రహజిఘృక్షయా వైదికం ధర్మద్వయం అర్జునాయ శోకమోహమహోదధౌ నిమగ్నాయ ఉపదిదేశ, గుణాధికైః హి గృహీతః అనుష్ఠీయమానశ్చ ధర్మః ప్రచయం గమిష్యతీతి. తం ధర్మం భగవతా యథోపదిష్టం వేదవ్యాసః సర్వజ్ఞః భగవాన్ గీతాఖ్యైః సప్తభిః శ్లోకశతైః ఉపనిబబన్ధ.

తె.అ. జ్ఞాన ఐశ్వర్య శక్తి బల వీర్యములచేత సదా సంపన్నుడైన ఆ భగవానుడు త్రిగుణాత్మిక అయిన మూలప్రకృతిని స్వీయవైష్ణవీమాయను వశం చేసుకుని అజుడు (జన్మ లేనివాడు) అవ్యయుడు (శాశ్వతుడు) అయిన సర్వేశ్వరుడు నిత్యశుద్ధబుద్ధముక్త స్వభావుడై ఉండి కూడా తన మాయచేత దేహం ధరించినట్లు పుట్టినట్లు లోకానుగ్రహం చేస్తున్నట్లు కనిపిస్తాడు. స్వప్రయోజనం లేకపోయినా, ప్రాణులను కరుణించే కోరికతో శోకమోహాలనే మహాసముద్రంలో మునిగి ఉన్న అర్జునునికి వైదికమైన ధర్మద్వయాన్ని ఉపదేశించాడు, గుణాధికులైన వారిచేత గ్రహింపబడి అనుష్ఠింపబడిన ధర్మం ప్రచారమవుతుందని. భగవానుడు ఉపదేశించిన విధంగా ఆ ధర్మాన్ని సర్వజ్ఞుడైన వేదవ్యాసభగవానుడు గీత అనే పేరుతో ఏడువందల శ్లోకాలలో గ్రంథస్థం చేశాడు.

3. తత్ ఇదం గీతాశాస్త్రం సమస్త వేదార్థసార సంగ్రహభూతం దుర్విజ్ఞేయార్థం తదర్థా- విష్కరణాయ అనేకైః వివృతపదపదార్థవాక్యార్థన్యాయమ్ అపి అత్యన్తవిరుద్ధానేకార్థత్వేన లౌకికైః గృహ్యమాణం ఉపలభ్య అహం వివేకతః అర్థనిర్ధారణార్థం సంక్షేపతః వివరణం కరిష్యామి.

తె.అ. అటువంటి ఈ గీతాశాస్త్రం సమస్తవేదార్థ సారసంగ్రహం. కాని అర్థం చేసుకోవడం కష్టం. ఆ అర్థాన్ని వివరించడానికి అనేకులు పదచ్ఛేద, పదార్థ, వాక్యార్థ ఆక్షేప, సమాధానాలతో వ్యాఖ్యలు వ్రాశారు. అయినా లౌకికులు అత్యంత విరుద్ధమైన అనేకార్థాలు గ్రహిస్తూ ఉండడం చూసి వివేకంతో అర్థ నిర్ధారణం చేయడంకొరకు నేను సంక్షేపంగా వివరిస్తున్నాను.

4. తస్య అస్య గీతాశాస్త్రస్య సంక్షేపతః ప్రయోజనం పరం నిఃశ్రేయసం సహేతుకస్య సంసారస్య అత్యంతోపరమలక్షణమ్ తచ్చ సర్వకర్మసంన్యాసపూర్వకాత్ ఆత్మజ్ఞాననిష్ఠారూపాత్ ధర్మాత్ భవతి. తథా ఇమం ఏవం గీతార్థం ధర్మం ఉద్దిశ్య భగవతా ఏవ ఉక్తమ్ –

> **'స హి ధర్మః సుపర్యాప్తో బ్రహ్మణః పదవేదనే'**
> **(మ.భా.అశ్వ. 16.12) ఇతి అనుగీతాసు. తత్రైవ చ ఉక్తమ్.**
> **'నైవ ధర్మీ న చాధర్మీ న చైవ హి శుభాశుభీ' (మ.భా. అశ్వ.19.7)**
> **'యః స్యాదేకాసనే లీనః తూష్ణీం కిఞ్చిదచిన్తయన్' (మ.భా.అశ్వ.19.1)**
> **'జ్ఞానం సంన్యాసలక్షణమ్' (మ.భా.అశ్వ.43.25) ఇతి చ. ఇహాపి అన్తే ఉక్తం అర్జునాయ–**
> **'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ' (18.66) ఇతి.**

తె.అ. ఒక్కమాటలో చెప్పాలంటే, ఈ గీతాశాస్త్ర ప్రయోజనం పరమనిఃశ్రేయసం (మోక్షం). అంటే వేటి కారణంగా సంసారం సాగుతూ ఉన్నదో ఆ కారణాలతో సహా సంసారం ఆగిపోవడం. అది సర్వకర్మ సంన్యాసపూర్వక ఆత్మజ్ఞాననిష్ఠారూపధర్మం వలన కలుగుతుంది. ఈ గీతార్థ ధర్మాన్నే ఉద్దేశించి స్వయంగా భగవానుడే అనుగీతలయందు 'బ్రహ్మపదమును తెలుసుకొనుటకు (గీతలో చెప్పిన) ఆ ధర్మము సుసమర్థము' (మ.భా.అశ్వ.16.12) అన్నాడు. మరొకచోట ఇట్లాకూడా అన్నాడు. 'ఎవడు ధర్మంకాని అధర్మంకాని చేయడో ఎవనికి శుభము అశుభములు లేవో', (మ.భా.అశ్వ. 19.7) 'ఎవడైతే ఏ చింతనా లేక తూష్ణీంభావంతో బ్రహ్మమందు లీనమై ఉంటాడో' (మ.భా.అశ్వ.19.1) అని. 'జ్ఞానం సర్వకర్మ సంన్యాసలక్షణం' (మ.భా.అశ్వ.43.25) అని కూడా అన్నాడు. ఈ గీతాశాస్త్రంలో కూడా చివర అర్జునునితో అన్నాడు. 'సర్వధర్మాలను పరిత్యజించి నన్ను మాత్రమే శరణుపొందు' (18.66) అని.

5. అభ్యుదయార్థోఽపి యః ప్రవృత్తిలక్షణః ధర్మః వర్ణాన్ ఆశ్రమాంశ్చ ఉద్దిశ్య విహితః స దేవాదిస్థానప్రాప్తిహేతుః అపి సన్, ఈశ్వరార్పణబుద్ధ్యా అనుష్ఠీయమానః సత్త్వశుద్ధయే భవతి ఫలాభిసన్ధివర్జితః. శుద్ధసత్త్వస్య చ జ్ఞాననిష్ఠాయోగ్యతాప్రాప్తిద్వారేణ జ్ఞానోత్పత్తిహేతుత్వేన చ నిఃశ్రేయసహేతుత్వమ్ అపి ప్రతిపద్యతే. తథా చేమమ్ ఏవ అర్థమ్ అభిసంధాయ వక్ష్యతి – 'బ్రహ్మణ్యాధాయ కర్మాణి' (5.10) 'యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాత్మశుద్ధయే' (5.11) ఇతి.

తె.అ. వర్ణాశ్రమాలనుద్దేశించి విధించిన ప్రవృత్తిలక్షణధర్మం అభ్యుదయం కొరకు స్వర్గాది ప్రాప్తికొరకు చెప్పిందే అయినా ఫలాపేక్ష లేకుండా ఈశ్వరార్పణబుద్ధితో అనుష్ఠించినపుడు

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Srimadbhagawadgita+Shankara+Bhashyam

* * *